తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
1 సెప్టెంబర్ 2026
పేజీలు : 08




Follow :

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

- అర్జీదారులు మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చర్యలు
- క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలి : సిఎంసి కమిషనర్ సృజన



శేరిలింగంపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి): ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందుతున్న ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి సృజన తెలిపారు. సోమవారం మాదాపూర్‌లోని న్యాక్ భవనంలో ఉన్న సిఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆమె హాజరై అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు అందజేసే ఫిర్యాదులపై అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని, ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను కేవలం స్వీకరించడంతో అధికారులు తమ బాధ్యత ముగిసిందని భావించకుండా, క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి పరిష్కారం లభించే వరకు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును కమిషనర్ స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 45 వినతులు అందగా, పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి అత్యధికంగా 34 ఫిర్యాదులు, అర్బన్ బయోడైవర్సిటీకి 4, ఇంజనీరింగ్ విభాగానికి 3, రెవెన్యూ/ప్రాపర్టీ ట్యాక్స్ విభాగానికి 2, ఎస్టేట్స్‌కు 1, ల్యాండ్ అక్విజిషన్‌కు 1 ఫిర్యాదు అందినట్లు అధికారులు తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమం అత్యంత బాధ్యతతో కూడుకున్నదని, ప్రతి వారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. సిఎంసీ పరిధిలోని సర్కిల్, జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించే ప్రజావాణికి అధికారులు ప్రత్యేక సమయం కేటాయించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారని తెలిపారు.

అర్జీదారులు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా పారదర్శకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ సృజన స్పష్టం చేశారు.

## సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించి ఈ మధ్యకాలంలో జరిగిన ప్రచారంలో భాగంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఎంసి అధికారిక లోగొను ఆవిష్కరించారు. నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన పాల్గొని ముఖ్యమంత్రి ఆవిష్కరించిన సిఎంసి అధికార లోగొ కు సంబంధించిన అధికారిక ధ్రువపత్రాలను స్వీకరించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ కార్పొరేషన్ అధికారులు స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం తమకు దక్కిన గొప్ప గౌరవంగా ఆమె అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో కార్పొరేషన్ పరిధి ప్రజలకు పారదర్శకమైన పరిపాలనతో పాటు మెరుగైన జీవన ప్రమాణాలను, మౌలిక సదుపాయాలను కల్పించడానికి సర్వశక్తులు ఒడ్డుతామన్నారు. సిఎంసి పరిధిలోని మూడు జోన్లు, ప్రతి సర్కిల్ కు సంబంధించి అధికారులలో నిజాయితీని, జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి తన వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందించి అమలుపరచుకోవడం, ప్రతి సర్కిల్ కార్యాలయంలో స్పష్టమైన సిటిజన్ చాటులను ఏర్పాటుచేసి నిబద్ధతతో కూడిన సేవలను అందించడానికి చిత్తశుద్ధిని ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

## కొత్త పెన్షన్ల గడువు పెంపు
## అర్హులు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్**



**కొడంగల్, ఆగస్టు 31 (జనం సాక్షి):** కొత్తగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించిన నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర అర్హులైన వర్గాలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. పెన్షన్‌కు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సెప్టెంబర్ 15లోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గడువు పెంపును సద్వినియోగం చేసుకుని అర్హులందరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని శంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్ 2 కార్యాచరణపై పైలెట్ రోహిత్ రెడ్డి దిశానిర్దేశం





**తాండూరు అగస్టు 31(జనంసాక్షి) :** తాండూరు క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో సమావేశమై సెప్టెంబర్ 2న చేపట్టబోయే కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులు పైలెట్ రోహిత్ రెడ్డి కి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. పైలెట్ రోహిత్ రెడ్డి వారిని ఆత్మీయంగా పలకరించి, వారి అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.సెప్టెంబర్ 2న చేపట్టబోయే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులకు సూచించారు.

**మైపాల్ రెడ్డి సేవలకు పైలెట్ రోహిత్ రెడ్డి అభినందనలు.**

యాలాల మండలం విద్యాధికారి మైపాల్ రెడ్డి పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మైపాల్ రెడ్డి సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

**లాల్‌గడి మలక్‌పేట్ 14వ వార్డులో 10 లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు ప్రారంభం**



7

## సర్వే చేసి భూమి హద్దులు చూపండి

**అధికారులకు రైతు వినతి.**



**కేశంపేట, ఆగస్టు 31 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని సంతాపూర్ గ్రామ రెవెన్యూ శివారు సర్వే నెంబర్లు 163, 164 లో సర్వే నిర్వహించి తన పట్టా భూమికి హద్దులు చూపాలని గ్రామానికి చెందిన రైతు సయ్యద్ బషీరుల్ హాఖ్ తహసిల్దార్ రాజేందర్ రెడ్డి కి, ప్రజావాణిలో నోడల్ అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డికి వినతి పత్రాన్ని అంద చేశారు. సర్వే నెంబర్లు 163, 164 లో తన 39 గుంటల భూమితో పాటు ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఆయా సర్వేనెంబర్లలో రెవెన్యూ అధికారులు అధికారికంగా సర్వే చేసి భూమి హద్దులు, విస్తీర్ణాన్ని నిర్ధారించి సర్వే నివేదిక ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్కం యాదయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై.. బీఆర్ఎస్‌లోకి 60 మందికి పైగా యువకులు**



7

## నర్సింలు సేవలు అభినందనీయం

**జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్**



**ధారూర్,ఆగస్టు31(జనంసాక్షి) :** ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నైట్ వాచ్‌మన్, వాటర్‌మ్యాన్‌గా 38 ఏళ్ల 2 నెలల పాటు అంకితభావంతో సేవలందించిన చాకలి నరసింహులు పదవీ విరమణ పొందారు. 1988లో విధుల్లో చేరిన ఆయన సుదీర్ఘకాలం ఆరోగ్యశాఖలో సేవలందించి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ధారూర్ పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ శాంతి ఆధ్వర్యంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్ ముఖ్యఅతిథిగా హాజరై చాకలి నరసింహులును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ ఆరోగ్య శాఖలో దాదాపు నాలుగు దశాబ్దాల పాటు విధులు నిర్వహించిన నరసింహులు సేవలు అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ,నిబద్ధతకు ప్రాధాన్యమిస్తూ ధారూర్ పీహెచ్‌సీకి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఉద్యోగ విరమణ సేవలకు ముగింపు కాదు. జీవితంలో మరో కొత్త అధ్యాయానికి ఆరంభమని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఇన్నేళ్లపాటు ప్రభుత్వ శాఖలో బాధ్యతలు నిర్వర్తించి సహచరుల మన్ననలు పొందిన నరసింహులు,ఇకపై కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ అనంతరం ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని కోరారు. అనంతరం పీహెచ్‌సీ సిబ్బంది చాకలి నరసింహులును శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సహచరులు, సిబ్బంది ఆయన సేవలను గుర్తుచేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శాంతి, హెచ్ఈఓ విజేందర్,మాజీ వార్డు మెంబర్,కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ దావుద్,మహేష్,పొటారి, రాఘవేందర్‌గౌడ్,కే.మహేష్,వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ కొట్టం నరేందర్ రెడ్డి



**కేశంపేట, ఆగస్టు 31 (జనం సాక్షి) :** పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసే పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొట్టం నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మంగళి గూడ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని పశు వైద్యాధికారి డాక్టర్ సబితా రెడ్డి తో కలిసి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. పశువైద్య శిబిరంలో చూడి నిలువని పశువులకు, ఎదకురాని పశువులకు చికిత్సలు చేశారు. దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందును అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధాకృష్ణ, పశు వైద్య సిబ్బంది సామయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాల మిత్రులు రమేష్, సంతోష్ కుమార్ రాజు, బుచ్చి లింగం , పాడి రైతులు విజేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బాలయ్య, యాదయ్య, చుక్క వెంకటేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం

### సర్పంచ్ కాట్రావత్ చప్లి భాస్కర్ నాయక్



**కేశంపేట, ఆగస్టు 31 ( జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్రంలో ఉన్న నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని సర్పంచ్ కాట్రావత్ చప్లి భాస్కర్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పుట్టోని గూడ గ్రామంలో శ్రీలత సదానంద్ గౌడ్ ల నూతన ఇందిరమ్మ ఇంటిని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. గ్రామంలో ఉన్న అర్హులందరికీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం లబ్ధిదారు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ కిట్లు అందజేత

### సమాజ సేవకులు ఆర్టీసీ కండక్టర్ మల్లయ్య




**దోమ ఆగస్టు 31 జనం సాక్షి.** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయుల సమక్షంలో క్రీడలను ప్రోత్సహిస్తూ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కండక్టర్ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు సేవ రంగం, క్రీడారంగం, మరియు ఇతర రంగాలలో కూడా ముందుకు రావాలని విద్యార్థులను ప్రోత్సహించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమం లో కండక్టర్ మల్లయ్య యాదవ్,కాంగ్రెస్ నాయకులు గుల్ల గుర్రప్ప, పశువుల డాక్టర్ ఎర్ర సారంగి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



**పెద్దేముల్, ఆగస్టు 31 (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం పెద్దేముల్ మండలం కందానెల్లి గ్రామ సమీపంలోని జి పి ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాండూర్ శాసన సభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి,ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను తన చేతుల మీదుగా అందజేశారు. పెద్దేముల్ మండలానికి15,204 కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఈ కార్డులను పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. కొత్త స్మార్ట్ కార్డులతో రేషన్ పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, అక్రమాలు అరికట్టవచ్చునిపేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువచ్చిందని అన్నారు. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యని ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటుందని అన్నరు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కూడా కొత్త కార్డులు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే పెద్దేముల్ మండలానికి కోట్ల రూపాయలతో రోడ్లు,ఇతర పనులు చేస్తున్నామని తెలిపారు. దాంతోపాటు కోట్ పల్లి ప్రాజెక్ట్ పనులు 60 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు.రానున్న ఆరు నెలల్లో పనులు పూర్తిచేసి రైతులకు నీరు అందించడమే మా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జిల్లా అధ్యక్షుడు దారాసింగ్, నియోజకవర్గ సర్ ఇన్చార్జి కరణంపురుషోత్తంరావు, తహసీల్దార్ వెంకటేశ్ ప్రసాద్, ఎంపీడీవో తిరుమలస్వామి, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఆర్ ఐ చంద్రశేఖర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కందనెల్లి సర్పంచ్ యాదమ్మ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నారాయణ్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, కందనెల్లి గ్రామ సర్పంచ్ యాదమ్మ, సర్పంచుల సంఘం అధ్యక్షులు, నారాయణ్ గౌడ్, ఆయా గ్రామాలల సర్పంచ్ లు,వెంకట్, జైరామ్ తండా సర్పంచ్ సురేష్, రుక్మాపూర్ సర్పంచ్ బాలరాజ్, గొట్లపల్లి సర్పంచ్ సలాం, బాయి మీది తండా సర్పంచ్ జ్ఞానేశ్వర్, హన్మాపూర్ సర్పంచ్ లొంక రాములు, రేగొండి సర్పంచ్ అశోక్, మారేపల్లి సర్పంచ్ సునీతా, ఓమ్లా నాయక్ తండా సర్పంచ్ సుమిత్ర రాథోడ్, గోపాల్ పూర్ సర్పంచ్ మంజుల, కందనెల్లి తండా సర్పంచ్ ఆనంద్ నాయక్, గిర్మాపూర్ సర్పంచ్ శివరాం, చైతన్య నగర్ సర్పంచ్ గౌరమ్మ, తదితర గ్రామాల సర్పంచులు, నాయకులు ఎల్లా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రియాజ్,ఉప్పరి మల్లేశం,ప్రవీణ్ కుమార్,డి వై నర్సింలు, ఆనందం చారి, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టిగిద్ద గ్రామంలో వెంకటేశ్వర స్వాముల వారి కళ్యాణ మండపం భూమి పూజ

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కాలే యాదయ్య

### గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు



**నవాబుపేట్ ఆగస్టు 31 ( జనం సాక్షి):** నవాబుపేట్ మండలం పరిధిలోని వెంకటేశ్వర స్వాముల వారి ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు ఆధ్వర్యంలో సోమవారం వెంకటేశ్వర స్వాముల వారి మందిరం దగ్గర కళ్యాణ మండపం నిర్మించుకోవాలని గ్రామం పంచాయతీ వద్ద గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సమావేశంనిర్వహించిగ్రామస్తులు అందరి సమక్షంలో ప్రతి ఇంటి నుండి కొన్ని డబ్బులు ఏర్పాటు చేసి కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లయితే గ్రామ ప్రజలకు ఎంతో అవసరం ఉంటుందని సమావేశం నిర్వహించి గ్రామ సర్పంచి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యి భూమి పూజ నిర్వహించినారు. ఆయన మాట్లాడుతూ చిట్టి గిద్ద గ్రామ ప్రజలకు కళ్యాణ మండపన్ని నిర్మించినట్టయితే స్వామివారి వద్దకు వచ్చిన వారికి పెళ్లిళ్లు, స్వాములవారి ఆధ్వర్యంలో మండపంలో నిర్వహించుకొని వెంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటారని ఆయన తెలిపారు. కళ్యాణం మండపానికి కావలసిన డబ్బులు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం పరంగా ఇచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు ఈ సమాచారాన్ని అందజేసి మే మందిరానికి ప్రభుత్వం పరంగా డబ్బులు మంజూరే విధంగా చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమం లో, గ్రామ ఉపసర్పంచ్ అనసూయ రంగయ్య గౌడ్, మండల పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, మండల సీనియర్ నాయకుడు మల్లారెడ్డి, దాతాపూర్ సర్పంచి బలవంత్ రెడ్డి, గడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావు గారి వెంకటరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, శేఖర్, శోభ పరమేశ్వర్, కిష్టయ్య, రేణుక రాములు, జగన్ రెడ్డి, మాణిక్యం, సీనియర్ నాయకుడు నాగిరెడ్డి, మాదిరెడ్డిపల్లి తలారి ప్రభాకర్, రిటైర్డ్ విఆర్వో అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ల మందిరం కమిటీ చైర్మన్, రామ్ రెడ్డి, అర్చకులు రవికుమార్, సీనియర్ నాయకుడు బందయ్య గౌడ్ గ్రామం పంచాయతీ వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు డ్వాక్రా మహిళలు, యువజన సంఘాల, గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్, 11 కెవి విద్యుత్ వైర్లను తొలగించాలి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కాలనీవాసులు




**మర్పల్లి ఆగస్టు 31 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని 8 వార్డ్ ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్, 11 కె.వి విద్యుత్ వైర్లను తొలగించాలని ఆ కాలనీవాసులు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని కుమ్మరి విశ్వనాథం ఇంటిదగ్గర ట్రాన్స్ఫార్మర్, ఇండ్ల పైనుండి 11 కెవి విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇండ్ల మధ్యన ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ఎప్పుడు జరుగుతుందోనని భయాందోళకు గురవుతున్నారు. కొన్ని ఏళ్ల సంవత్సరాల నుండి ఇంట్లో పైనుండి 11 కేవీ విద్యుత్ వైర్లు ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ఉంటుందో తెలియని పరిస్థితిలో కాలనీవాసులు ఉన్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో ట్రాన్స్ఫార్మర్ వద్ద ఏదైనా విద్యుత్ లోపం షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర ప్రమాదం జరిగితే ప్రాణ ఆస్తి నష్టం సంభవించే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు వృద్ధులు నివసించే ప్రాంతంలోనే విద్యుత్ తీగలు ఉండడంతో భయం భయంతో జీవించవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రమాదంగా ఉన్న విద్యు త్ వైర్లను వాటి క్రింద ఉన్న వారు ఇండ్ల నిర్మాణం చేపట్టాలంటే పని సరిగా వైర్లను తీస్తేనే ఇంటి నిర్మాణం చేపట్టే పరిస్థితి ఏర్పడింది. గ్రామానికి చెందిన కుమ్మరి విశ్వనాథంకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. కానీ పైన విద్యుత్ వైర్లు ఉండడం వల్ల ఆ ఇల్లు మధ్యలోను నిలిచిపోయింది. ఇలా చాలామంది విద్యుత్ తీగల వల్ల ఇంటి నిర్మాణాలను చేపట్టలేక పోతున్నారు. కావున ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు సమన్వయం చేసి ఇండ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ 11 కేవీ విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి సురక్షితమైన ప్రదేశాలకు తరలించారు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు మనవి చేసుకుంటున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సొంతింటి కల సాకారం

## దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంత్ కుమార్



**దోమ ఆగష్టు 31 జనం సాక్షి:**దోమ మండల పరిధిలో ని మోత్కూర్ గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో మండల అధ్యక్షుడు శాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి నూతన గృహంలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. తన సొంతింటి కల నెరవేరడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. పేదల సొంతింటి కలను సకారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తమకు అండగా నిలిచిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక నాయకులు లబ్ధిదారులు కలిసి మండల అధ్యక్షులు శాంత్ కుమార్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్, వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ద నేశ్వర్, కండక్టర్ మల్లయ్య,పశువుల డాక్టర్ ఎర్ర సారంగి, డైరెక్టర్ మల్లేశం, గుల్ల గుర్రప్ప,వార్డు మెంబర్ చెన్నయ్య, దోమ ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ఇంద్రసేన, మొగులయ్య, రాఘవేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాఘవేందర్, మహేందర్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల్లో ప్రత్యేక పూజలు

### గణేష్‌నగర్ ఆలయంలో ఘనంగా 355వ ఆరాధనోత్సవాలు

### స్వామివారిని దర్శించుకున్న మందుముల పరమేశ్వర్‌రెడ్డి, రజిత పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్/రామంతాపూర్, ఆగస్టు 31 (జనం సాక్షి):** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్‌లో ఉన్న రాఘవేంద్ర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 355వ ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు వారికి స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆరాధనోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగిరెడ్డి, తౌఫిక్, ఆకారపు అరుణ్, రఫిక్, వలపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్, రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఎం.ఎస్. రమేష్ ఆచార్, విచారణకర్త బండి వినయ్, ఎం. రమేష్, గురురాజా, విజయ్ విట్టల్, శ్రీనివాస్ దేశాయ్, అనుమేష్ కులకర్ణి, కేశవ్, బార్తెస్, మార్త ఉపేందర్‌రెడ్డి, నామ్ రాజిరెడ్డి, సంధ్య, బుల్లెట్ అశోక్, గడం నరసింహ, ముత్యాల జంగయ్య, బాబురావు, కిషోర్, సంపత్, భాస్కర్, జంగయ్య, అరుణ్‌సాయి, రామరాజ్, చింటూ, సలీమ్, మెంగా శోభ, అంబిక, చిన్న జంగయ్య, నగేష్, బెజ్జం శోభ, కేబుల్ అశోక్, శంకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా



**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 31 (జనం సాక్షి):**పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన ప్రజలతో కలిసి సీపీఎం నాయకులు ఈ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని పలు ప్రాంతాల్లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చినప్పటికీ వాటిని తిరిగి లాక్కున్నారని ఆరోపించారు. ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన వారి జాబితాను పరిశీలించి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.అలాగే రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ప్రస్తుతం కేవలం బియ్యం పంపిణీ చేసి చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. పేదలకు 14 రకాల సరుకులు అందించే వరకు సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గుండె శివకుమార్, ముత్యాలు, బాలరాజు, జంగయ్య, కృష్ణ, రంగయ్య, శ్రీనివాస్‌తో పాటు అనాజ్‌పూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

## మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి




**కేశంపేట, ఆగస్టు 31 (జనం సాక్షి) :** పాఠశాలల్లో విద్యార్థులకు విద్యను బోధిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలో ప్రధానోపాధ్యాయులు కొప్పునూరు శ్రీశైలం పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి విశాల హాజరై ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం ను సన్మానించారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఉద్యోగస్తులకు పదవీ విరమణ అనేది తమ సేవలకు ముగింపు కాదని మరో కొత్త అధ్యాయానికి నాంది అని ఆమె పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అందించిన సేవలు మరువలేనివని విశాల అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశిరేఖ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుండెరాణి, నాయకులు, వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాప్య పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి




**చేవెళ్ల, ఆగస్టు 31 (జనంసాక్షి)** 58 సంవత్సరాలు పైబడిన అర్హులైన వృద్ధులకు కొత్తగా వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం 58 సంవత్సరాలు పైబడిన అర్హులకు వృద్ధాప్య పింఛన్లు అందిస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు కొత్త పింఛన్ల మంజూరుపై స్పష్టత లేకపోవడంతో వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని అనంతరెడ్డి తెలిపారు. పింఛను కోసం అర్హులైన వృద్ధులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం చేయూత పథకం కింద వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు తదితర అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లే, 58 సంవత్సరాలు పైబడిన అర్హులైన వృద్ధుల నుంచి కూడా దరఖాస్తులు స్వీకరించి వెంటనే వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. వృద్ధుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో దేవుని ఎర్రవల్లి కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ, చేవెళ్ల మున్సిపల్ జనరల్ సెక్రటరీ పత్తి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పిసరి శ్రీకాంత్‌రెడ్డి, బీజేపీ నాయకులు గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, సామ కృష్ణారెడ్డి, శ్రీకాంత్, కరుణాకర్, కరికే రవి, ప్రకాష్, గణేష్, పాగా వెంకటేష్, రాజు, చంద్రయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 1 రోజు ట్రాఫిక్ డ్యూటీ, రూ. 6వేల జరిమానా విధించిన కోర్టు



**యాచారంఆగష్టు 31(జనం సాక్షి ):**మద్యం సేవించి వాహనం నడిపిన ఒక వ్యక్తికి ఇబ్రహీంపట్నం కోర్టు 1 రోజు ట్రాఫిక్ డ్యూటీతో పాటు రూ. 6,000 జరిమానా విధించింది.పోలీసుల వివరాల ప్రకారం.. యాచారం మండలం బస్ స్టాప్ వద్ద ఆగస్టు 28న యాచారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఇబ్రహీంపట్నం మండలం ఖానాపురం గ్రామానికి చెందిన సుందర్ రావు (47, ప్రయివేట్ డ్రైవర్) మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడిపై కేసు నమోదు చేసి ఆగస్టు 31న ఇబ్రహీంపట్నం కోర్టులో హాజరుపరిచారు.కేసును విచారించిన గౌరవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సుజాత గారు, మోటార్ వాహనాల చట్టం 185(ఏ) సెక్షన్ కింద నిందితుడికి 1 రోజు ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించడంతో పాటు రూ. 6,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ సందర్భంగా యాచారం సిఐ నందీ శ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్ల ప్రాణాలతో పాటు రోడ్డుపై వెళ్లే ఇతర అమాయకుల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుంది. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలి. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయి” అని హెచ్చరించారు.

# సీనియర్ అడ్వకేట్ నర్సింహరావుని ఆత్మీయంగా పరామర్శించిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు అగస్టు 31(జనంసాక్షి)**సీనియర్ అడ్వకేట్ నర్సింహరావు నివాసానికి ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివా స్ రెడ్డిసోమ వారం వెళ్లి వారిని ఆత్మీయంగా పరా మర్శించారు .అనా రోగ్యంతో బాధపడుతున్న నర్సింహరావు ఆరోగ్య పరిస్థితిని శ్రీనివాస్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని వారికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సీఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సింహరావు న్యాయవాద వృత్తిలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని, వారు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పెద్దలను, తనకు ఆప్తులైన వారిని పరామర్శించడం తన బాధ్యతగా భావిస్తానని అన్నారు.నర్సింహరావు కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ దీపాలు వెలిగేలా

## చర్యలు తీసుకోవాలి



**రాజేంద్రనగర్,ఆగస్టు31(జనంసాక్షి)**ఉమ్మడి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఉమ్మడి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి కలిశెట్టి రాజు స్వామి అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్యకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన డీసీ వెంటనే విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

# విలేకరుల కుటుంబాలను పరామర్శించిన మైనంపల్లి



**మల్కాజిగిరి ఆగస్టు 31(జనంసాక్షి)**ఆకునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ కరెడ్ల రాంరెడ్డి సతీమణి ప్రమీల ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని సోమవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆ గ్రామానికి వెళ్లి, ప్రమీల కుమారుడు మల్కాజిగిరి వార్తా విలేకరి కరెడ్ల రాజేశ్వర్‌రెడ్డిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం నేరెడ్ మెట్ ఈనాడు డివిజన్ విలేకరి మహేశ్ తండ్రి వృద్ధాప్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించారు, వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొమ్ము రవి, మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్, మత్స్యశాఖ మాజీ చైర్మన్ బోయిని రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆకుల రాజు, మాజీ ఎంపీటీసీలు సుంకరి శ్రీధర్, పల్లె కనకయ్య, నాయకులు కోయినేని నరసయ్య, ఈస్ట్ ఆనంద్‌బాగ్ మాజీ కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ ఎస్.ఆర్.ప్రసాద్, సీనియర్ నాయకులు జి.ఎన్.వి.సతీష్‌కుమార్, సత్యనారాయణ, బాబా, చుంకు శ్రీనివాస్, రాందాస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో ఉద్యోగుల పదవీ విరమణ

## ఆసుపత్రికి అందించిన సేవలు చిరస్మరణీయం: పరంజ్యోతి



**హైదరాబాద్,(జనంసాక్షి) ఆగస్టు 31:** నిమ్స్ ఆసుపత్రిలో విధులు నిర్వహించిన పలువురు ఉద్యోగులు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాత భవనంలోని లెర్నింగ్ సెంటర్‌లో పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ పరంజ్యోతి పదవీ విరమణ పొందిన ఉద్యోగులను శాలువాలతో సత్కరించి, వారు నిమ్స్ ఆసుపత్రికి అందించిన సేవలను కొనియాడారు. ఉద్యోగుల సేవలు సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.పదవీ విరమణ పొందిన వారిలో సీనియర్ ప్రొఫెసర్ డా. వై. సత్యనారాయణ రాజు, ప్రైవేట్ సెక్రటరీలు డి. సుధాకర్, పి. వై. కుమారి, కార్పెంటర్ హరికిషన్ ధర్మాజీ ఉన్నారు.కార్యక్రమంలో నిమ్స్ మాజీ డైరెక్టర్ ఎల్. నరేంద్రనాథ్, హెచ్‌ఆర్ కంట్రోలర్ విజయ్‌కుమార్, అలైడ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, మహేష్‌బాబు తదితరులు, ఉద్యోగ సంఘాల నాయకులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం

## ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు

## మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట ఆగస్టు 31 ( జనం సాక్షి)** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని, ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని, మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్, పేర్కొన్నారు, సోమవారం మోమిన్ పేట మండలంలోని బాల్ రెడ్డి గూడెం మోరంగాపల్లి, గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారు లందరికీ మంజూరు చేయడం జరిగిందన్నారు , గతంలో 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేకపోయిందని, తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, నాయకత్వంలో గ్రామాల్లోని అనేక మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు, ఈ కార్యక్రమంలో , మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోసిగి సురేందర్, బాల్ రెడ్డిగూడెం,, సర్పంచ్ బి అనంతరెడ్డి, చీమల దరి సర్పంచ్ కల్పనా హరీష్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వారాల సిరాజుద్దీన్, వెంకటయ్య, మానయ్య , గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి కష్టాలు,అవస్థలు పడుతున్న కాలనీవాసులు

## అంతారం గ్రామం బోనమ్మ గుడి వెనుక కాలనీ పట్టించుకోని సర్పంచ్ గ్రామాధికారులు



**తాండూరు అగస్టు 31(జనంసాక్షి)**తాండూరు మండలం అంతారం గ్రామం ఎస్సీ కాలనీ బోనమ్మ గుడి వెనుక ఉన్న కాలనీ తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో తాగునీరు కొంతమందికి అందుతుంది మరి కొంతమందికి తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో మిషన్ భగీరథ కోసం త్రవిన గుంతల లైన్లోనే పైపులైనున్న ఆ పైప్ లైన్ కు లీకేజీ కారణంగా తాగునీరు సప్లై అయినప్పుడు నీళ్లతోపాటు చెత్తచెదరం రావడం తో తాగునీరుతో కాలనీవాసులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఉన్న కార్యదర్శి సర్పంచ్ లకు సమాచారం అందజేసినా ఎలాంటి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యం వయసున్నారని గ్రామస్తుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రామ కార్యదర్శి ఎస్సీ కాలానికి చెందిన వారిపై చిన్నచూపు చూస్తున్నాడంటూ, గ్రామపంచాయతీలో అవగాహన లేని వ్యక్తులను పనిలో పెట్టుకొని గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే ఆ చిన్న ఇబ్బంది కూడా ఎస్సీలపై చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు. గత ఆరు నెలల నుంచి కాలనీకి తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామపంచాయతీకి వెళ్లి కార్యదర్శి సర్పంచుకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించలేరు. గ్రామంలో రోజు రాత్రి ప్రతిరోజు రాత్రికి మిషన్ భగీరథ ట్యాంక్ నుండి రాత్రి 11 నుంచి తెల్లవారు ఉదయం వరకు నీరు వృధాగా పోతున్న పట్టించుకునే నాధుడే లేడు కానీ తాగడానికి మార్గము గ్రామంలో తాగునీరు అందించలేక పోతున్నారు. గ్రామం లో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు విషయంపై మండల అధికారులు, మిషన్ భగీరథ సంబంధించిన అధికారులు త్వరగా స్పందించి గ్రామంలో మిషన్ భగీరథ అధికారిపై వారిపై తగు చర్య తీసుకోవాలని పేర్కొన్నారు.

# గాజీపూర్ లో వైభవంగా చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**పెద్దేముల్, ఆగస్టు 31 (జనంసాక్షి):**పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గత మూడు రోజులుగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.ఈ మహోత్సవంలో భాగంగా మొదటి రోజు శనివారం నాడు, స్వస్తివచాకము, గణపతి పూజ, గోపూజ, పుణ్యవచనం, ఋత్విగ్వరణం, రక్షాభందనం, అఖండ దీపారాదన, మత్రుకాపూజ, నాందీఇడావాచనం అంకురారోపణం ,సర్వతోభద్ర మండల దేవతాస్థాపనం,వాస్తుపీఠస్థాపనం. నవగ్రహా మండల దేవతా స్థాపనము, యోగిని పీఠ స్థాపనం, క్షేత్ర పాలాకస్థాపనం, మంటప సంస్కారం, అగ్యతోరణ ప్రతిమా శోధనం, నేత్రోన్మీలినం, ప్రసాద సంస్కారం, శిల్ప గృహత్ విగ్రహనయనం, జలాధివాసం,రెండవ రోజు ఆదివారం నాడు ఆవాహిత స్థాపిత దేవతా పూజనం,వంకాల మంత్ర వాహనం, ఆవాహిత దేవతా ఆవ్హానం, ధ్యాన్యాధివాసం.ముడవ రోజు సోమవారం నాడు ఆవాహిత దేవతా పూజనం మూల మంత్ర ఆహ్వానం, శయ్యాదివాసం,గర్భ సంస్కార కుర్మశిలా పిండికా సంస్కారం, న్యాస యంత్ర స్థాపన,అలాగే ప్రధాన ఘట్టమైన చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను వేద పండితులు, అర్చకుల మంత్రోచ్చారణల నడుమ అత్యంత వైభవంగా జరిపించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి తాండూర్ నియోజకవర్గ శాసన సభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ మహోత్సవానికి గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారినిదర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు దారాసింగ్, తాండూర్ నియోజకవర్గ సర్ ఇంచార్జ్ పురుషోత్తమరావు, డిసిసిబి మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, డి ఎల్ డి ఏ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి,గాజీపూర్ సర్పంచ్ హేమలత లాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులుపాల్గొన్నారు.

# పరిశ్రమల కాలుష్యపు నీరు చెరువులోకి

## మృత్యువాత పడుతున్న మూగజీవులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి)** పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ పదార్థాల కాలుష్యం నీరు చెరువులోకి పరిశ్రమ యాజమాన్యాలు వదలడంతో ఆ నీటిని తాగిన మూగజీవులు మృత్యువాత పడుతున్నాయి గతంలో చేప పిల్లలతో కలకలలాడే చెరువు కాలుష్యపు నీటికి చేపలు మృతి చెందాయి ఆ నీటిని తాగిన మూగజీవులు మృత్యువాత పడ్డాయి ప్రస్తుతం ఆ చెరువులో చేపలు లేవు ఆ నీటిని తాగిన మూగజీవులు మృత్యువాత పడటం పడుతుండడంతో పశువులు కూడా నీళ్లు తాగలేక పోతున్నాయి పరిశ్రమల నుండి వెలువడే రసాయనం వ్యక్తపదార్థాల నీళ్లు కలుషితపు నీరు చెరువులోకి వదలడంతో మూగజీవులు మృత్యువాత పడడం చేపలు మృతి చెందడం జరుగుతుందని ఎలికట్ట గ్రామ ప్రజలు పరిశ్రమ యాజమాన్యాల తీరుతో పాటు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గతం నుండి సంబంధిత అధికారులకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు ఎలికట్ట గ్రామ శివారులో ఉన్న మహి గ్రానైట్స్, తిరుమల ప్రైవేట్ లిమిటెడ్, ముకుంద కరోప్యాక్, లాంటి పరిశ్రమల నుండి వెలువడే రసాయన వ్యర్థ పదార్థాలు చెరువులోకి వదలడంతో చెరువు నీటి చెరువు నీరు కలుషితం తో పాటు దుర్వాసన వెదజల్లుతుందని సంబంధిత అధికారులు ఈ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఎలికట్ట గ్రామస్తులు కోరుతున్నారు

# మహేశ్వరం మండలాన్ని భారత్ ఫ్యూచర్ సిటీలో కలపాలి

- **విలీనం చేసే వరకు పోరాటం చేస్తాము**
- **ఉద్యమాన్ని ఉధృతం చేస్తాము.ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి**



**మహేశ్వరం,ఆగస్టు31(జనంసాక్షి):**మహేశ్వరం మండలంలోని 28 గ్రామ పంచాయతీలను భారత్ ఫ్యూచర్ సిటీలో కలపాలి ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మహేశ్వరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఫ్యూచర్ సిటీ జేఏసీ నాయకులు, అఖిలపక్ష నాయకులు మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి మాట్లాడుతూ...మహేశ్వరం మండలంలోని 28 గ్రామ పంచాయతీలను భారత్ ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు పోరాటం చేస్తామన్నారు.ఏడాది నుంచి మహేశ్వరం మండలాన్ని భారత్ ఫ్యూచర్ సిటీలో కలపాలని జేఏసీ ఆధ్వర్యంలో పలుమార్లు ప్రజా పతినిధులకు,అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన స్పందించడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళనలు చేపడుతామన్నారు.మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపకపోతే రైతులు ,యువత, మహేశ్వరం ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.దీక్షలో జేఏసీ గౌరవ అధ్యక్షుడు మనోహర్,బీజేపీ నాయకులు కడారి జంగయ్య యాదవ్,పోతర్ల సుదర్శన్ యాదవ్, సీపీఐ పార్టీ రాష్ట్ర నాయకుడు దత్తు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పాండు నాయక్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్,మాజీ జడ్పీటీసీ ఈశ్వర్ నాయక్,నర్సింహ యాదవ్,అల్లంపల్లి మల్లేష్,సాంబయ్య యాదవ్,నర్సింహ గౌడ్,అఖిల పక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్ చదువు బలమైన పునాది

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




**తాండూరు అగస్టు 31(జనంసాక్షి)**విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్ చదువు బలమైన పునాదని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిపేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్స్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్ కమ్ పార్టీ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మీ జీవితంలో ఇది చాలా ముఖ్యమైన దశకళాశాల అంటే రంగుల ప్రపంచం. ఇక్కడ కులాలకు, మతాలకు చోటు లేదు.మనసులను కలిపే స్వచ్ఛమైన స్నేహం, ఆత్మీయతల బంధాలే ఉంటాయి.వేర్వేరు ప్రాంతాల నుంచి, వేర్వేరు కుటుంబాల నుంచి వచ్చినా కళాశాల గడప దాటిన తర్వాత మనందరం ఒకే కుటుంబం.. విద్యార్థుల కుటుంబం.ఇక్కడ ఏర్పడే స్నేహాలు జీవితాంతం గుర్తుండిపోతాయి.అందుకే ఈ కళాశాల జీవితాన్ని కేవలం చదువుకే పరిమితం చేయకుండా,మంచి స్నేహాలు, మంచి ఆలోచనలు, మంచి జ్ఞాపకాలతో జీవితాన్ని అందంగా తీర్చిదిద్దుకోండి.మీరు ఇంటర్ చదువుతున్నారంటే... ఇది కేవలం రెండు సంవత్సరాల చదువు కాదు.ఈ రెండు సంవత్సరాలు మీ జీవితానికి దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకునే దశ.ఇక్కడ మీరు తీసుకునే నిర్ణయాలు, మీరు పెట్టుకునే లక్ష్యాలు, మీరు చేసే కష్టం... మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి.మీకు జీవితంలో ఏం కావాలో ఇప్పుడే నిర్ణయించుకోండి.జీవితంలో విజయం సాధించడానికి డబ్బు కంటే లక్ష్యం ముఖ్యం, పరిస్థితుల కంటే పట్టుదల ముఖ్యం, అదృష్టం కంటే కష్టం ముఖ్యం. పేదరికం మీ భవిష్యత్తును నిర్ణయించదు. మీ పరిస్థితులు మీ గమ్యాన్ని నిర్ణయించవు.పాఠ్యపుస్తకాలతో పాటు జీవిత పాఠాలు కూడా నేర్చుకోండిమార్కులు చాలా ముఖ్యం. కానీ మార్కుల కంటే జ్ఞానం ముఖ్యం.మీ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించండి. మీరు జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా, మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన తల్లిదండ్రులను ఎప్పటికీ మర్చిపోవద్దుగురువులను, పెద్దలను గౌరవించండి.మంచి పుస్తకాలు చదవండి, మంచి స్నేహం చేయండి.ప్రతి రోజు కనీసం కొంత సమయం మీ లక్ష్యం కోసం కేటాయించండి.ఈ రోజుల్లో టెక్నాలజీ మన చేతిలో ఉంది అంటే షేమ్ గా ఫీల్ అవ్వొద్దు, రోజుకు గంటల తరబడి ఇతరుల జీవితాలను చూడటం కంటే, ఆ సమయాన్ని మీ జీవితాన్ని నిర్మించుకోవడానికి ఉపయోగించండి.రీల్స్ చూస్తూ సమయం గడపడం కాదు.. మీ జీవితాన్ని రియల్‌గా మార్చుకోవాలి.జ్ఞానాన్ని అభ్యసించడానికి కాలేజ్ కి వచ్చాం.కాబట్టి మీ ప్రధాన ధ్యాస చదువుపైనే ఉండాలి. అనవసరమైన విషయాల వైపు దృష్టి మళ్లించకుండా, మీ భవిష్యత్తును నిర్మించుకోవడంపైనే దృష్టి పెట్టాలి.జీవితంలో అత్యంత ముఖ్యమైన విషయం సమయపాలన.మనందరికీ రోజుకు 24 గంటలే. గొప్ప వ్యక్తికి కూడా 24 గంటలే, సాధారణ వ్యక్తికి కూడా 24 గంటలే. కానీ ఆ 24 గంటలను ఎవరైతే అద్భుతంగా ఉపయోగించుకుంటారో, వారే జీవితంలో గొప్ప స్థాయికి చేరుకుంటారు.అందుకే సమయాన్ని వృథా చేయకండి.చదువుకు, మంచి ఆలోచనకు, మీ భవిష్యత్తు కోసం సమయం కేటాయించండి.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కళాశాల ఉపాధ్యాయ బృందం, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్ల సమస్యల పరిష్కారానికి ఇర్షాద్ ఖాన్ చొరవ

## ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తకు వినతిపత్రం



**ఉప్పల్, ఆగస్టు 31 (జనం సాక్షి):** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని రోడ్ల సమస్యలను పరిష్కరించి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని కోరుతూ ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు.ఇందిరానగర్ కాలనీ వాటర్ ప్లాంట్ సమీపంలో పైప్‌లైన్ పనుల కోసం రోడ్డును తవ్విన అనంతరం సక్రమంగా పునరుద్ధరించకపోవడంతో రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. అసమానంగా మారిన రహదారిపై చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అక్కడ కొత్త సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు.అదేవిధంగా పిస్తా హౌస్ నుంచి ఉప్పల్ మండే మార్కెట్, టీఎస్ఎస్పీడీసీఎల్ కార్యాలయం సమీపంలోని రహదారి కూడా ఉప్పల్ ప్రధాన రహదారి డైవర్షన్ కారణంగా భారీగా వాహనాల రాకపోకలు సాగడంతో దెబ్బతిన్నదని తెలిపారు. ఈ రహదారిని కూడా అభివృద్ధి చేసి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని కోరారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్త (ఐఏఎస్)కు వినతిపత్రం సమర్పించారు. సమస్యపై కమిషనర్ సానుకూలంగా స్పందించి, ప్రజల ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పనుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ఫైల్‌ను వెంటనే పరిశీలించి ప్రాసెస్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి సందీప్ భూషణ్, గఫూర్ భాయ్, పాండరినాథ్, రిజ్వాన్ భాయ్, రాజు, బాబా భాయ్, కిరణ్ బాషా భాయ్, ఆజాద్, నాగయ్య, వాటర్ ప్లాంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు."ప్రజల సమస్యే నా సమస్య" అనే నినాదంతో బీరప్పగడ్డ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఇర్షాద్ ఖాన్ తెలిపారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి




**రాజేంద్రనగర్,ఆగస్టు31(జనంసాక్షి):**గండిపేట మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను వెంటనే అందజేయాలని సీపీఎం గండిపేట మండల కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం గండిపేట ఎంఆర్ఓ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు అశోక్ మాట్లాడుతూ పేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలని, రేషన్ సరుకులు, వృద్ధాప్య పింఛన్లు మంజూరు, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు, హాస్టళ్లకు సొంత భవనాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేకల అశోక్, కవిత, పి.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్, పోచారం సమస్యలపై జోనల్ కమిషనర్‌తో భేటీ



**బోడుప్పల్:జనంసాక్షి:**బోడుప్పల్, పోచారం సర్కిళ్ల పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఐఏఎస్‌ను కలిసి చర్చించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, అభివృద్ధి పనులకు వేగం పెంచాలని కోరారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అజయ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సమావేశంలో బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పోచారం డివిజన్ అధ్యక్షుడు కర్రె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



**తాండూరు అగస్టు 31(జనంసాక్షి)**తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో రు.25 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతోంది. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.ఈ సీసీ రోడ్డును నాలుగు వీధుల్లో నిర్మించడం జరుగుతుండగా, మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు.

## న్యూ క్లబ్ అధ్యక్షుడిగా నోముల ప్రకాష్ రావు

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన అధ్యక్షుడు



**సనత్‌నగర్:** సికింద్రాబాద్‌లోని న్యూ క్లబ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నోముల ప్రకాష్ రావు సోమవారం మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం జరిగిన క్లబ్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రకాష్ రావు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన నోముల ప్రకాష్ రావు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రకాష్ రావుకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ప్రకాష్ గుప్త, నార్ల దీపక్ గుప్త తదితరులు ఉన్నారు.

## వినాయక చవితి వేడుకలు ఆనందంగా, అప్రమత్తంగా



**ఉప్పల్, ఆగస్టు 31 (జనం సాక్షి):** రాబోయే వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పల్ పోలీసులు, జీహెచ్ఎంసీ కార్యాలయంలోని సిబ్బంది, ఉప్పల్‌లోని సహచరులతో సమావేశమై పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ మోసాల పట్ల అప్రమత్తత, ట్రాఫిక్ భద్రతపై వివరించారు. గణేష్ మండపాల వద్ద యువత పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా గుర్తుతెలియని వ్యక్తులు పంపే సందేశాలు, అనుమానాస్పద లింకులు, మోసపూరిత ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉత్సవాల సమయంలో రోడ్లపై రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వాహనాలను జాగ్రత్తగా నడపడం, ఇతరులకు ఇబ్బంది కలగకుండా పండుగను ప్రశాంతంగా నిర్వహించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. యువతను సన్మార్గంలో నడిపించడంతో పాటు, గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని సహచరులు సానుకూలంగా స్పందించారు. పండుగ ఆనందం.. యువత భద్రతతోనే సంపూర్ణం.

## మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి



**కేశంపేట, ఆగస్టు 31 ( జనం సాక్షి) :** మండల పరిధిలోని సంతాపూర్ గ్రామపంచాయతీ లో జరుగుతున్న అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సంతాపూర్ గ్రామస్తులు ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తచెరువు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు రాత్రి వేళల్లో జెసిబిల సాయంతో ఎర్ర మట్టిని త్రవ్వి టిప్పర్లతో ఇతర ప్రాంతాలకు తరలించి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. గతంలో మట్టి అక్రమ రవాణాపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అన్నారు. అక్రమ మట్టి త్రవ్వకాలతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాక ఓవర్ లోడ్ తో వెళ్లే టిప్పర్లతో రోడ్లు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రాన్ని అందించిన వారిలో వార్డు సభ్యులు సోమరాజు అశోక్ , గ్రామ యువకులు షబ్బీర్, యాదగిరి తదితరులు ఉన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో.. ఇంగ్లీష్ బోధనకు ఊపిరి





**మర్పల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి)** మర్పల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల డిప్యూటేషన్లకు తెరపడుతోంది. డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను తిరిగి వారి సొంత పాఠశాలల్లో విధుల్లో చేరేలా అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మండలంలో డిప్యూటేషన్‌పై వెళ్లిన ఇద్దరు ఉపాధ్యాయులు తిరిగి తమ పాఠశాలలకు చేరారు .కోట్ మర్పల్లి ఉన్నత పాఠశాలలో డిప్యూటేషన్‌పై ఉన్న ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కూడా తిరిగి విధుల్లో చేరినట్లు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలోనే 200 మంది డిప్యూటేషన్ రద్దయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో గత రెండేళ్లుగా ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2024 సెప్టెంబర్‌లో స్కూల్ అసిస్టెంట్ కృష్ణమూర్తి డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఇంగ్లీష్ బోధనకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పాఠశాలలో ప్రస్తుతం 102 మంది విద్యార్థులు చదువుతుండగా ఏడుగురు ఉపాధ్యాయులు, ఒక పీఈటీ, ఒక ప్రధానోపాధ్యాయుడు ఉన్నారు. ఈసారి పదో తరగతిలో 22 మంది విద్యార్థులు ఉన్నారని ప్రధానోపాధ్యాయుడు రామేశ్వర్ రావు తెలిపారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులు తమ సమస్యను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విద్యాశాఖ ఉన్నతాధికారులకు లేఖ రాసి కృష్ణమూర్తి డిప్యూటేషన్‌ను రద్దు చేసి తిరిగి మర్పల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో అధికారులు స్పందించి కృష్ణమూర్తిని తిరిగి మర్పల్లి ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో విధుల్లో చేరాలని ఆదేశించారు. కృష్ణమూర్తి తిరిగి పాఠశాలలో చేరడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక నుంచి ఇంగ్లీష్‌లో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని, పదో తరగతి పరీక్షలకు మెరుగ్గా సిద్ధమవుతామని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటేషన్లన్నీ రద్దు : విద్యార్థుల విద్యకు ఇబ్బందులు కలగకుండా జిల్లాలో విద్యాశాఖ పరిధిలో కొనసాగుతున్న డిప్యూటేషన్లను రద్దు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మండలంలోని డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులు ఒక్కొక్కరుగా తమ సొంత పాఠశాలలకు తిరిగి చేరుతున్నారు. మర్పల్లి ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలతో పాటు కోట్ మర్పల్లి ఉన్నత పాఠశాలలోని ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కూడా తిరిగి విధుల్లో చేరడం విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగించనుంది. ఉపాధ్యాయులు తమ సొంత పాఠశాలలకు తిరిగి రావడంతో విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా పూర్తిస్థాయి బోధన అందే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. డిప్యూటేషన్ల రద్దుతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కొంతమేర తీరనుండటంతో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మల్కాజిగిరి కార్పొరేషన్‌కు ప్రత్యేక లోగో

### సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ

### అధికారిక గుర్తింపుగా నిలవనున్న చిహ్నం




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) అధికారిక లోగోను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అంబర్‌పేట్ స్టేడియంలో ఆవిష్కరించారు. నూతన కార్పొరేషన్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతో పాటు పట్టణాభివృద్ధి, ప్రజాసేవల లక్ష్యాలను ప్రతిబింబించేలా లోగోను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. పట్టణ పరిపాలనా పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 654 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్‌బీ నగర్ జోన్ల పరిధిలో 14 సర్కిళ్లు, 74 వార్డులతో కార్పొరేషన్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు ప్రభుత్వం 2026 ఫిబ్రవరిలో టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్‌ను కమిషనర్‌గా నియమించింది. పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం, పట్టణ ప్రణాళిక, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కార్పొరేషన్ ప్రత్యేకత, అభివృద్ధి లక్ష్యాలు, ప్రజా సేవల పట్ల నిబద్ధతను ప్రతిబింబించేలా లోగోను రూపొందించినట్లు తెలిపారు. భవిష్యత్ అభివృద్ధి దిశగా ఎంఎంసీకి ఈ లోగో అధికారిక ప్రతీకగా నిలవనుందని పేర్కొన్నారు. అంబర్‌పేట్ స్టేడియంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లోగో ఆవిష్కరణ జరగడం కార్పొరేషన్ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టమని అధికారులు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో ఆధునిక, పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన కార్పొరేషన్‌గా మల్కాజిగిరిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

# కోట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ అంజయ్య వార్షిక పరిశీలన

### రికార్డులు.. కేసుల ఫైల్స్‌పై ఆరా

### సిబ్బంది పనితీరును పరిశీలించిన డీఎస్పీ అంజయ్య



**కోట్‌పల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి):** వికారాబాద్ డీఎస్పీ సి. అంజయ్య సోమవారం కోట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను వార్షిక పరిశీలనలో భాగంగా సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న డీఎస్పీకి పోలీసు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్‌లోని పలు విభాగాలను పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులు, కేసులకు సంబంధించిన ఫైల్స్‌ను పరిశీలించారు. రికార్డుల నిర్వహణపై పరిశీలనవార్షిక పరిశీలనలో భాగంగా పోలీస్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను డీఎస్పీ అంజయ్య పరిశీలించారు. కేసుల నమోదు, దర్యాప్తు, పెండింగ్ కేసులు, స్టేషన్‌కు సంబంధించిన ఇతర రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించినట్లు తెలిసింది. ఫైల్స్‌ను పరిశీలిస్తూ కేసుల దర్యాప్తు ఏ దశలో ఉంది, వాటి పురోగతి ఎలా ఉందనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో ముఖాముఖిపోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో డీఎస్పీ అంజయ్య మాట్లాడారు. విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి తదితర అంశాలపై సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. పోలీసుల విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించినట్లు తెలిసింది.్నశాంతిభద్రతలపై దృష్టికోట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని డీఎస్పీ వివరించారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చినప్పుడు వాటిని సానుకూలంగా స్వీకరించి, చట్టపరమైన పరిష్కారం చూపేలా అధికారులు, సిబ్బంది పనిచేయాలని సూచించినట్లు సమాచారం. పోలీసుల పనితీరు, రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. వార్షిక పరిశీలనలో భాగంగా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులు, ఫైల్స్‌ను పరిశీలించడంతో పాటు సిబ్బందితో నేరుగా మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉన్నతాధికారి స్థాయి పరిశీలనతో స్థానిక పోలీస్‌స్టేషన్ పనితీరుపై మరింత పర్యవేక్షణ కొనసాగనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి ఎస్ఐ శైలజ, ధారూర్ సీఐ రఘురాములు, కోట్‌పల్లి పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.